ఈ వారానికి సంబంధించిన విశేషాలను తెలుసుకొనే ముందు సాలార్‌జంగ్ మ్యూజియంను గురించి క్లుప్తముగా ముచ్చటించుకుందాం.

ఈనాడు మనమంతా మ్యూజియంలో చూసి ఆనందిస్తున్న అంతర్జాతీయ కళాఖండాలను ఒకప్పుడు సాలార్‌జంగ్ నవాబులు తమ విలాస మందిరాలలో అలంకరణార్థం ఏర్పాటు కొన్నవనే సంగతి అందరికీ తెలిసినదే.

చివరి సాలార్‌జంగ్ (1889-1949) మరణానంతరం 1951లో సాలార్‌జంగ్ మ్యూజియం అవతరించింది. 1958లో నవాబు వారసులు యీకళాఖండాలను

మూడవ సాలార్‌జంగ్
మీర్ యూసఫ్ అలీఖాన్

ప్రభుత్వపరం చేసారు. 1961 లో భారత ప్రభుత్వం యీ మ్యూజియంను జాతీయ ప్రాముఖ్యంకల ప్రదర్శనశాలగా గుర్తించి, ఆర్థికంగా బాసటగా నిలిచింది. 1968 లో ఎన్నో లక్షల వ్యయంతో మూసీనదీతీరాన నిర్మించిన కొత్త భవనంలోకి యీ మ్యూజియం తరలింపబడింది.

ఈ పాతికేళ్ళలో సాలార్‌జంగ్ మ్యూజియం ఎనలేని ప్రజాభిమానాన్ని చూరగొన్నది. ఎప్పుడుచూసినా వేలాది ఓనోదయాత్రికులతోనిండి మ్యూజియం నిత్యకళ్యాణం పచ్చతోరణంగా కళకళలాడుతూ వుంటుంది. మన దేశంలోని యితర మ్యూజియంలలో యిలాటి అపూర్వ దృశ్యాలు అరుదు అనే చెప్పవచ్చును.

హైదరాబాదుకు వచ్చే, వినోద యాత్రికులు ముఖ్యంగా చూడేవి చార్‌మీనారు, గోల్కొండ, జూ, ఎనిక్ గార్డెన్సు, సాలార్‌జంగ్ మ్యూజియం

మోనాలీసా ప్రతికృతి

మొదలయినవి. కాని ఎవరినోట విన్నా ముఖ్యంగా వినిపించే పేరు సాలార్‌జంగ్ మ్యూజియంఅంటే అతిశయోక్తి కాదనుకుంటాను.

'ఇంత మందిని యింతలా ఎలా ఆకట్టుకున్నది యీ మ్యూజియం' అని తరచి చూస్తే ప్రదర్శనలో వున్న సుందరతమ కళాఖండాల అనంత వైవిధ్యమేనని విదితమవుతుంది. ఢిల్లీ కలకత్తా, మద్రాసు, బొంబాయి మొద

కె. యస్. ఆర్. మూర్తి

లయిన మహానగరాలలోని ప్రదర్శనశాలలో ముఖ్యంగా భారతీయ కళకు సంబంధించిన వస్తువులే ఎక్కువగా కనుపిస్తాయి. కాని సాలార్‌జంగ్ మ్యూజియంలో భారతీయ కళానిధులతో బాటు ఖండఖండాంతరాల కళాఖండాలు విరివిగా దర్శనమిస్తాయి.

పర్షియన్ తివాచీలు, దమాస్కసు కుర్చీలు, అరేబియ వ్రాత ప్రతులు, చైనా పింగాణీ వాజులు, జపాన్ ఎంబ్రాయిడరీలు, బర్మా దారుశిల్పాలు వెనీషియన్ గాజు సామగ్రి, ఫ్రెంచి వర్ణిదరు, ఇంగ్లీషు వెండి సామాను, పాశ్చాత్య తైలవర్ణ చిత్రాలు మొదలైన అపురూపకళాఖండాలను గురించి ఒక్కసారి వూహించుకొంటే ఒళ్ళు పులకరిస్తుంది.

గదుల లోకప్పుమంచి వ్రేలాడే కళ్ళు మిరుమిట్లుగొలిపే షాండిలియర్లు. రమణీయమైన నిలువుటద్దాలు. వజ్ర వైడూర్యాలతో పొదిగిన జేడ్‌రాతి తరిణలు, నాజూకైన దంతపు నగిషీచెక్కడాలు, రకరకాల కర్రలు కళాత్మక, వింత వింత గడియారాలు, కాంస్య విగ్రహాలు, పాలరాతి శిల్పాలు, చిత్ర వస్త్రాలు, బంగారు దారాలతో నేసిన కింఖాబు వస్త్రాలు, రకరకాల మట్టిపనులు. ఒక పేమిటి యింకా ఎన్నెన్నో-యిదంతా యింద్రజాలమా కలా అని చూపరులను సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తుతుంది.

సాలార్‌జంగ్ మ్యూజియం వినోదంతోపాటు విజ్ఞానాన్నిగూడ పంచిపెడుతుంది. పరిశీలనాత్మకంగా చూచే వారికి చరిత్ర - సంస్కృతికి సంబంధించిన విశేషాంశాలెన్నెన్నో విశదమవుతాయి. దేశదేశాలలో మానవులు సాధించిన కళ బొన్నత్యాన్ని గురించి మాత్రమే కాక, విభిన్న దేశాలలోని ప్రజల జీవన సరళి, ఆలోచనా ధోరణులు, విలక్షణ ప్రమాణాలనుగురించి కూడ అవగత మవుతుంది. ఏ జాతికి చెందినా, ఏమతంవారైనా, ఏదేశంలో వున్నా, మానవులంతా ఒక్కటే అన్న నిత్య సత్యం యీ అంతర్జాతీయ ప్రదర్శనశాలను కాత్విక దృష్టితో చూచే వారికి బోధపడుతుంది.

డబ్బుతో విలువకట్టలేని యీ కళా నిలయాన్ని ఒక్క రూపాయిన్నరతోనే చూడవచ్చును. అయితే జనవరి 8 నుంచి 15 వరకు జరిగే మ్యూజియం వారంలో మాత్రం సగం ప్రవేశ రుసుముతోనే చూడవచ్చును. పిల్లలకు అరదులో సగం మాత్రమే.

8వ తారీకు గురువారం నాడు మ్యూజియం వారం ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈరోజు ఒక కొత్త చిత్రశాలకు ప్రారంభోత్సవం జరుగుతుంది. ఆగదిలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూరపియన్ చిత్రకారుల

(మిగతా 5వ పేజీలో)



సాలార్‌జంగ్ మ్యూజియం కొత్త భవనం

జీవిత హాలాహలంలో..... అమృత సోనలు

(గతవారం తరువాయి)

ఇది ఇంకో సమస్య:- తను కుటిలుడు, కువ్వభావుడు కాదని భావిస్తున్నట్టే...ఆ ప్రక్కనున్న కుటుంబాలు కూడా అతని గురించిఅనుకోసాగాయి. తనకు తాను బాధలకు సమస్యలకు వ్రతికూలంగా గోవరించినా నిండుగా జీవిస్తూండడం చేత, దుఃఖితులకు సాంత్వనము కలిగించే వ్యక్తిగా అందరూ అతన్ని తలబడారు. ఒంటరి వాడు కాబట్టి...బాగా సంపాదించే వాడు కూడా కష్టాలలో వచ్చి, వడ్డీ వరకో అప్పుగా అడిగి తీసుకువెళ్ళి తిరిగి ఇచ్చేసేవాడు. ఎప్పుడైనా పండుగలకు ఫలహారాలవీ పంపిస్తూనే వున్నాడు- సానుభూతితో, ఆప్యాయతతో. అప్పుడప్పుడు వాళ్ల ఇండ్లో భోజనాలకు కూడా పిలిచేవాడు. వాళ్ళ వాళ్ళ భార్యలు, వయసులోవున్న పాళ్ళ వాళ్ళ కూతుళ్ళు వరసపెట్టి అన్నయ్యా, తమ్ముడు అని కూడా పిలవసాగారు. కాని, ఎవరి హృదయాలలో ఎటువంటి తీవ్రమైన భావాలు, మార్పులు వున్నాయోన్న శంకతో కూడా అప్పుడప్పుడు ఆయా ఆడవాళ్ళుకూడా అవివాహితుడైన తన్నుచూసి, జాగ్రత్తగా ప్రవర్తించుకుంటున్నారన్న విషయంఎప్పటి మంచో గ్రహిస్తూనే వున్నాడు. తన్ను తాను సత్పురుషుడుగా కూడా భావించుకోవడం తప్పే అనుకున్నాడు. తనలో దౌష్ట్యం- దుర్నీతి లేకపోయినా ప్రజలు ఊహించుకోవడంలో పొరబాటుచేసుకున్నారు. తనతో తిరిగే కుటుంబాలలో నున్న స్నేహితులలే తన్ను ముందు వివాహం చేసుకోమని ఉచిత సలహా నివ్వడం... తన కర్తవ్యాన్ని తిరిగి బోధించడానికి వేరు వ్యక్తులసహాయం కావలసి వచ్చిందా అనుకున్నాడు. ఇంకా ఎన్నో-ఎన్నో- మరిన్నీ! అన్నీ తనకు వివాహావశ్యకతను సింహావలోకనం చేస్తున్నాయి. సరే, తను ఏదో దారిచేసుకుంటే ఇంటివరిస్థితి తనమూలంగా వాళ్ళకు విషమ పరిస్థితిని ఏర్పరచి, దుస్థితిని కలిగించకూడదు! అందుకే ముందు ఏదోఏస్తైనా చెల్లెలు పెళ్ళి చేసేయాలి! సంబంధాలు చూసి వుంచమనినెలరోజులముందుగా తెలుపుతానని ఇంటికొచ్చాడు.

ఇద్దరు పెళ్ళికొడుకుల్ని చూశాడు. మొదటివాడికి చదువు వుండిగాని ఉద్యోగం లేదు. అయినా ఆరువేలు డిమాండ్. రెండోవాడికి ఉద్యోగం వుందిగాని రెండోపెళ్ళి. 35 సంవత్సరాలు. ఐదివందలైనా బదువేలు వేలంపాట. ఈ రెండూ నచ్చకపోయే సరికి తమ తండ్రిమీద విరుచుకుపడ్డారు. "ఇంతకంటె మంచి సంబంధాలు నీకేం కనబడలేదేమిటి?" అని. "చూస్తున్నారా. ఇదేమైనా సంతచేసుకు రావడమా! జీవితాలను కలపడం. డబ్బు ఖర్చు అవుతోంది తప్ప. ఇంతకంటె మంచి కుర్రాళ్ళు ఎక్కడా కనిపించడం లేదు. అయినా వెతుకుతూనే వున్నా." అంటూ సర్ది నచ్చచెప్పాడు. ఆడపిల్ల జీవితాన్ని అధోగతి పాలు చేయడానికి తనకు అధికారం లేదు. అలస్యం అయినా మంచి కుర్రాడినే చూసి చెయ్యాలి అనుకున్నాడు తను. పెళ్ళికొడుకు గురించి వెదుకుతూనే వున్నాడు.

పార్థసారథి సెలవుల్లో వుంటూండగానే ఒక ఉదయం, కర్టెన్ తీసుకోగానికి క్లాత్ షాప్‌కు వెళ్ళాడు. అక్కడ ఓ అమ్మాయిని చూశాడు. ఆమె బాత్‌టెల్ పీస్‌ను సెలక్టచేసుకుంటోంది. కొంచెం నల్లగానే ఉంది. కాని అందంగా వుంది. ఆరోగ్యంగా చాలాపుష్టికరంగా వుంది. ముఖంలో విశాల భావాలు, వాటితో సమ్రత వినయం పుట్టిపడుతోంది. సామాన్యమైన వస్త్రాలంకరణ. దెంగుబూడు ముడి. చెవులకు రింగులు, కాని, మెడలో నల్లపూస కూడా లేదు. ఆమెను ఎప్పుడో ఎక్కడో చూసినట్టు... ఆమెతో పరిచయం వున్నట్టు అనిపించింది తనకు. ఆమె ఎవరో కాదు! తన క్లాస్‌ఫేట్ సూర్యకుమారి అని గుర్తించాడు. మెడ బోసిగా వుండడం చూసి ఆశ్చర్యపడ్డాడు. ఆ మరుక్షణంలో అదో పావన్ అనుకున్నాడు. ఆ వెంటనే ఆమెచేతుల్ని పరికించాడు. ఒకచేతికి గాజులు. రెండో చేతికి పాతవాచీ. రంగుకోకపూలజాకెట్టు. -విధవ అనుకోలేకపోయాడు, అవివాహిత అని నిశ్చయించుకోనూ లేకపోయాడు. కర్టెన్ తీసుకుని బిల్లు చెల్లిస్తున్నాడు. ఆమె కూడా జాకెట్ పీస్ తీసుకుని బిల్లు చెల్లించడానికి కౌంటర్ దగ్గరకు వచ్చింది. ఇద్దరూ ముఖాలలోనికి

(మిగతా 5వ పేజీలో)

ప్రవీణ్ ఇండియా
చంటి పిల్లలకు దగ్గు, మలబద్ధకము, అజీర్ణము జలుబు కడుపునొప్పి ఉబ్బసము వంటి బాధలను నివారించుటకు సరియైన మందు అన్నిచోట్ల దొరకును. వెల 0-45 పైసలు.
(PRAVEEN INDIA)

శ్రీమతి అన్నపూర్ణ ఆవిష్కరించబడుతున్న కిసాన్ పర్వారి చిత్రపటానికి తుదిమెరుగులు దిద్దుతున్న శిల్పులు

అన్నయ్య అంటాడు- సూతే మాల్టెక్స్ చాలా రుచిగలవి అని
వాటిలో మాల్ట్ ఉందిగనుక!
రుచిగా ఉండే మనందైన మాల్టెక్స్ బిస్కట్లు.
జీర్ణానికి తేలిక. ఎన్ని తిన్నా ఇంకా మరీ మరీ తినాలని పిస్తాయి. వానిలో మాల్ట్‌వలన.
కానుక ఇవ్వటానికి ఆకర్షణీయమైన పాకెట్ లేక ఇంటి కొరకు విడిగా దొరుకుతాయి!
ఐ.ఎస్.ఐ. సీలుతో మాల్టెక్స్ బిస్కట్లు నాణ్యత ధృవపరుపబడిన బిస్కట్లు.
hertos' SBC 57 TEA

అన్నపూర్ణా స్టూడియో

(శివ పేజీ తరువాయి)

ర్థంగా మారుతుంది.

ఇప్పుడు నిర్మాణమైన మొదటి స్టూడియో 162 అడుగుల పొడవు 82 అడుగుల వెడల్పు. 54 అడుగులఎత్తు కలిగి దేశంలోని అతిపెద్ద స్టూడియో అయిన బాహుబలిలో అన్నిటికన్న పెద్ద స్టూడియో కిమానమైనది. దీనిలో రెండు ఎత్తైన సెట్టు వేయవచ్చు స్టూడియోలో నిర్మించే తొలి చిత్రం సూపర్ మూవీస్ రాజా నా యుద్ధ "నెక్రెటరీ" చిత్రానికి రెండు లక్షల ఖర్చు తో ఫ్లోర్ సెట్టు వేశారు.

రాష్ట్రపతి స్టూడియోను ప్రారంభించగా రాష్ట్ర సమాచారశాఖ మంత్రి ఈ ఫ్లోర్ ను ప్రారంభిస్తారు. రాష్ట్ర పతి సత్రీ పుణ్య చిత్ర నిర్మాణాన్ని ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి సభకు అధ్యక్షత వహిస్తారు. గవర్నర్, హిందీ, తమిళ, తెలుగు చిత్రపరిశ్రమలోని అగ్రనటులు శుభాకాంక్షలందజేస్తారు. సురేష్‌వారిలనవాయితీ ప్రకారం వాహినీ అధినేత బి. నాగిరెడ్డి తొలి వృత్యానికి క్లాప్ కొడతారు. ఇంతమందిని ఒక వేదికపై చేర్చగలగడమేకాక, నెత్తిన స్టూడియో ధరించి నవయువకులుగానడుచుట, చేసేవాళ్లు, నవ్వుకోవటాలు ఎందరోఉన్నా అక్కడికక్కడ నిర్ణయాలు తీసుకుంటూ ప్రతి పనిని స్వయంగా దగ్గరుండి చేయిస్తున్న నాగేశ్వరరావును మెచ్చుకోవాలి. అభినందించాలి.

-జి.యస్. వరదాచారి

సాలార్‌జంగ్ మ్యూజియం

(శివ పేజీ తరువాయి)

ప్రసిద్ధ చిత్రాల ప్రతిరూపాలు ప్రదర్శింపబడతాయి. రినాజాన్ కాలంలోని అతిరథ మహారథులైన బొటిచెల్లి, లియొనార్డోవించి, రాఫెల్, రూబెన్సు రెంబ్రాంట్, టిషియన్, దేలాక్రైజ్ వ్రతృతుల వర్ణచిత్రాలు నక్షత్రను ఒకే సారి చూసే అవకాశం లభిస్తుంది.

ఈ రోజునే మ్యూజియం గ్రంథాలయంలోనున్న అమూల్యమైనపర్షియన్ వ్రాతప్రతుల కేటలాగును గూడ ఆవిష్కరిస్తారు. ఈసాయంత్రం 6 గంటలకు తెలుగులో కవిసమ్మేళనం జరుగుతుంది. హిందీలో 11న, ఉర్దూ భాషలో 14న కవి సమ్మేళనాలు జరుగుతాయి.

11వ తేదీనుంచి 14 వరకు సాయంత్రాలు మ్యూజియం ఆవరణలో చలన చిత్ర ప్రదర్శనాలుంటాయి. ఆదివారం (11-1-76) మధ్యాహ్నం 'కళా బోధనలో వస్తు ప్రదర్శనశాల పాత్ర'అనే విషయంమీద సింపోజియం జరుగుతుంది. శుక్రవారం (9-1-76). మ్యూజియం తెరిచేవుంటుంది. అయితే ఆరోజు స్త్రీలదినం, అంటే స్త్రీలకు మాత్రమే ప్రవేశముంటుంది. 12వ తారీకు (సోమవారం) మొహర్రం వంతగ అవటంవలన మ్యూజియంకు సెలవు వుంటుంది.

సాలార్ జంగ్ మ్యూజియం ప్రజల మ్యూజియం అని యీ వారోత్సవాల ద్వారా మళ్ళీ నిరూపించుకుంటుంది. సామాన్య ప్రజల విజ్ఞానవికాసంకోసం మ్యూజియము డైరెక్టరు శ్రీ మోహన్ లాల్‌నిగమ్ ఆధ్వర్యంలో సాలార్ జంగ్ మ్యూజియం సాటిలేని మ్యూజియంగా తీర్చి దిద్దుకొంటుంది. ఈ సదవకాశాన్ని సహృదయులందరూ సద్వినియోగం చేసికోగలరనిఆశిస్తూ సాలార్ జంగ్ మ్యూజియం స్వాగతం పలుకుతుంది.

జీవిత హాలాహలంలో..... అమృత సోనలు

(శివ పేజీ తరువాయి)

చూస్తున్నారు.

"హౌ ఆర్ యు సారథీ"

"హౌడు యు డూ - కుమారీ! కయాం అల్‌రైట్"

"ఐ డూ అల్ సో"

ఇద్దరూ అనుకున్నారు. బయటికి వచ్చారు.

అమె నల్లని ముఖంలో సౌందర్యమున్నా, అమె పిలిలో జీవం లేకపోవడం గమనించాడు పార్థసారథి.

"తప్పుతెల్సుకుంటున్నావు సారథీ!" అమె వ్రశ్నించింది.

ఇద్దరూ నవ్వుకున్నారు.

"హైదరాబాదులో. ఏరేం చేస్తున్నారు?"

"గాయపడిన బ్రతుకుతో జీవిస్తున్నాను"

"వాట్ హాపెండ్ కుమారీ"

అమె మాట్లాడలేదు.

"నీ బ్రతుకు ఏం బాధ కలిగింది కుమారీ! ఒక మిత్రుడినా, ఒక పూరు వాణ్ణిగా, చిన్ననాటి పరిచయంతో అడుగుతున్నాను. నిన్ను జీవితం కొట్టినదెబ్బ ఏమిటో నీ గురించి నాకేం తెలీదు. చెప్పు కుమారీ, ప్లీజ్-చెప్పు!"

ప్రక్కనే దారిలో బస్‌స్టాప్ వుంటే దానికి కొంతదూరంగా వచ్చి నిలబడ్డారు ఇద్దరూ.

"జీవితంలో దెబ్బ తినడమే కాదు సారథీ - జీవితం దెబ్బకొట్టింది హరాదాను."

"కొందరి జీవితాలు కొన్ని పరిస్థితులకు హెసరోతాయి. నా జీవితంలో నా జీవితం కూడా హెసరోయింది. అయినా. మనిషి అలాంతిని తిని బ్రతుకుతూ, కొన్ని కొన్ని సందర్భాలలో దుస్సాహసాన్ని కూడా భోంచేసి అరిగించుకోవాలి నీ వ్యథిత హృదయాన్ని విప్పి చెప్పు కుమారీ. నీ జీవితం నిన్ను ఎలా హెసర్పడిరోవో విని నాకు తెలిసిన సలహా ఇస్తాను. ప్లీజ్!"

"చెబుతాను సారథీ. నేనే ఈ రోడ్డు మీద చెప్పి ఏడవలేను. పీడిసే అందరూ చూసి గుమిగూడి పిచ్చిదనుకుంటారు. నువ్వుకూడా అనుకుంటావు అందుకే సాయంత్రం చెబుతాను. పార్కులో ఐదు గంటలకిరా. అప్పుడు నువ్వు విని, నన్ను పిచ్చిదాన్నిచేసినా నాకేం వర్రాలేదు. అయినా, నీ జీవితం కూడా నిన్ను మోసం జేసిందన్నావుగా! నువ్వు నన్ను అలా అనవు. బాధపడిన మనిషే బాధను గురినాడట! నువ్వు నా బాధను గురించలేకపోతే, నువ్వు తలుస్తున్న బాధను అదినీకో అనుభవంగా తెలుస్తాను. అయినా నువ్వు మగాడివి. నువ్వు ఈనాటి వరకూ బాధపడిన కష్టపడినా - రేపు సుఖపడితావు. నాకా అవకాశం అళ లేదు. సాయంత్రం రా. మన ఇద్దరి బాధలను గుడిపిన బ్రతుకులో తూచుకుందాం."

అమె ముందుకు సాగిపోయింది చకచకా, అమె నయనాలలో రాలని అశ్రు బిందువులు, సూర్యకిరణాలకు మిరిమిట్లును చూపడంతోనే తనపై వెళ్లిపోయిన చాల సేపు అలాగే నిలబడిపోయాడు పార్థసారథి.

సరిగ్గా అనుకున్న సమయానికి... ఇద్దరూపార్కులో కలుసుకున్నారు కూచున్నారు.

మాటాడుకోసాగారు.

"నా బ్రతుకు వీళ్ళో కథగా కనుపించవచ్చునుసారథీ. ముందుగా నీ మోసలోయిన జీవితాన్ని నాకు ఓసారి చూపించి, పరిదయం చెయ్యి" అడిగింది.

"నీకు కాకపోతే మరెవ్వరికి చెప్పగలను కుమారీ. నువ్వే అన్నావుగా. బాధను బాధే గురించగలదని! తప్పకుండా చెబుతాను. నా జీవితంలోని విషాద ఘట్టాలను జ్ఞప్తికి తెచ్చుకోకుండా ఎలా బ్రతికిపోతున్నానో.అన్నీ చెబుతాను..... అంటూ తన స్వీయ చరిత్ర పేజీలను తెరిచాడు. వినిపించసాగాడు. ఆగి."మందుగొరుకని బాధలో, జీవితంలో పడ్డ గాయంలో ఎలా జీవిస్తున్నానో కన్నావు కదూ!" అన్నాడు.

అతని జీవన సముద్రంలో పిల్లకు మొదటి పని, అప్పుడు కావంలో కొంతసేపు ముభావంగా కూచుకోయి. "జీవితంలో నాలాగే నువ్వూ, నిటిలవం నేర్చుకోలేదు సారథీ!" బరువుగా అన్నది అమె.

"....." అతను అమె ముఖం లోనికి చూశాడు.

"పార్టీలు ఎప్పుడూ ఎవరి ఇష్టాలు ఎల్లకాలం నివాసం చెయ్యకూడదు నారథీ. యాంత్రికులైన మనం. అ పేరును మరిచిపోయి అవసరం కోసం ప్రాపులాడుతూ జీవితాలను విషపూరితం చేసుకుంటున్నాం అందుకే స్వార్థం లేని అమాయకులైన మనను అధారంగా చేసుకుని జీవిస్తూ, మన సంపాదనలో పాట్లు పోషించుకుని బ్రతుకుతున్నారు కొందరు. స్వార్థం అదార్థాన్ని జయిస్తోంది అందుకే!"

"అంటే?"

"దాని సమాధానమే నీ జీవితం. దాని గొంతులోవున్న హాలాహలం. నా జీవితానికి కూడా ఇదే జవాబు"

"అంటే...నీ కుటుంబంకూడా నీమీదే అధారపడి జీవిస్తోందా?"

"నిన్న మొన్నటి దాకా ఇబ్బంది లేదు అందుకే నాకు ఇప్పుడు గొడవలేదు. వివాహంమాందే లేదు. అండ లేనేలేదు. అదిరించే వారు అసలేలేరు. అదుకునే వారు ఎవరూ లేరు."

"ఐమీన్... నీకింకా వివాహం కాలేదన్నమాట! బట్ ఆన్ అండ్ విటీబుల్!"

"దేనికి! ఎవరికి ఎవరిమీద జాలి వుండాలి! నేను మెచ్యుర్డ్ అయ్యి పదిహేనన్నెండు సంవత్సరాలు అయిపోయిందని నన్ను ఎవరూ పెళ్లి చేసుకోలేదనా! నేను నా కుటుంబాన్ని తీర్చి దిద్దగలిగిందాన్ని అయినందుకా! నల్లగావున్నా నేను బి. ఎ. చదువుకున్న దాన్నికదా అనా! కట్నం ఇచ్చుకో లేనందునా! నేను ఎవరినీ ప్రేమించలేక పోయాననా! నా ఉద్యోగం పోయిందనా! లేక నేను ఇంకా జీవిస్తున్నాననా! నామీద ఎవరెందుకు జాలిపడాలి!!!"

బాధకు అతీతంగా. ఉద్విగ్న పూరితురాలై, యాంత్రికంగా భావ ప్రేరేపితురాలై, హృదయ సంచలితమై, బ్రద్దలైన అన్ని పర్వతంలా ప్రశ్నల వర్షంలో ఉక్కిరిబిక్కిరి చేసింది-27 సంవత్సరాలు వచ్చినా ఇంకా కుమారిగానే మిగిలిపోయిన సూర్యకుమారి.

అమె పరిస్థితిని చూసిన పార్థసారథి. తన ముఖంలో ఆవరించిన విషాదాన్ని అణచుకోడానికి ప్రయత్నిస్తూ "కొందరి జీవితాలు అంటే కుమారీ- ఒకరి సంపాదనను ఆసరాగా జేసుకొని జీవిస్తాయి" సమాధానంగా అన్నాడు.

ఆ రెండుమాటలకు అమె నేత్రాలు ఉత్కృష్ట ఉద్విగ్నతతో చిట్లించుకున్నాయి. ఆ అధిక్షేపతనుసంపాదించేహక్కు ఎవరికీ వుండకూడదనిపించింది. అలా అధారంగాచేసుకుని ఎవరూ జీవించకూడదు ఆరోగ్యానికి ఆశక్తత ఏర్పడినప్పుడే తప్పు. అలాగే జరిగితే, మనలాగేవాళ్ళ జీవితాలుకూడా ఎడారిలా, ఎండిపోతాయి. ఇలా దేశంలో బాలామందికి అన్యాయాలు జరుగుతున్నాయి.అమృత ప్రాయమైన వారి యవ్వనం, హాలాహల బాధలుగా మారిపోతోంది. కొందరు సంఘపెద్దల అన్యాయ అవిచారములు స్వార్థంపేరుతో హద్దుమీరిపోతున్నాయి.అవి బ్రద్దలౌతున్నాయి".

"అవును కుమారీ, స్వార్థం ఒకరి సొత్తుకాదు, మనిషి తన స్వార్థం గురించి ఆలోచించుకునేటప్పుడు.. దానికారణంగా ఎదుటివ్యక్తికి బాధ కలుగకుండావుండేలా చూడాలి".

"అంతేకాదు, స్వార్థం అందరికీ వుంటుందని ప్రతివ్యక్తి అంగీకరిస్తే! ఈ బాధలు గాధలు వుండవేమో! ఎవరిస్వార్థం వారిది".

అయితే స్వార్థం గురించి తెలిసి వుండకూడా. దాన్నిఎంతవరకూ మీరు పాటింపరు!"

"ఆ పదానికి అర్థం తెలుసుకున్నది ఇప్పుడిప్పుడే సారథీ ఎవరు ఏఏ పరిస్థితులలో ఎందుకు ఎలాస్వార్థ పరత్వాన్ని అశించి జేజేలు కొడతారో ఈ నాటికి తెలుసుకోగలిగాను. ఇప్పటివరకు నేన పలంబించిన నా నిస్వార్థతను చూసుకుని నవ్వుకుని. ఆటలో స్వార్థాన్ని స్వీకరించాను. ప్రస్తుతం అదేనవిలా వున్నాను."

"అసలు మీలోవుంటే నిస్వార్థ పరత్వాన్ని నాకు ఏనుపించలేదు"?

"వినుపించివుంటే నాకథ నీకు అర్థమయ్యేది సారథీ. అది చెబుతున్నాను.

పార్థసారథి సిగరెట్టు వెలిగించుకున్నాడు.

అమె చెప్పడం మొదలెట్టింది.

"మన ఇద్దరం ఎస్. ఎస్. ఎల్. సి వరకూ క్లాస్‌మేట్స్. ఆ విషయం నువ్వు మరచిపోలేదనుకుంటున్నాను. అప్పుడు నాకు భాస్కరావుతో దగ్గర స్నేహం ఏర్పడిందని నీకు తెలుసు. మమ్మల్ని అసూయతోకూడా చూసేవాడివి. భాస్కరరావు బి.ఎస్.సిపూర్తి చేసుకుని అప్పుడే ఉద్యోగంలోచేరాడు మా కులంకాబట్టి, నన్ను పెళ్ళిచేసుకోవాలని అనుకున్నాడు. నేనే.. కట్నం కమ్మకోలేదో, పెద్దలు కట్టిపెట్టేశారు. అప్పుడు నాలో కొదువని పెళ్ళిచేసుకున్నాడు. నువ్వు చూస్తున్నావు. ఆ సమయంలోనే నాకూ దారిలేని తనువాత పరారయిపోయేను. నేను స్వార్థపరుగా ఇంటర్ - వాసియ్యాను. మా అన్నయ్య. గ్రాడ్యుయేట్ చేయడం ప్రారంభించినప్పటినుంచీ అర్థికఇబ్బందులు. మా కుటుంబానికి కలిగాయి.అది తెలుసుకుని, నేను చెప్పుకోర్చి ఉద్యోగంలోచేరాను. అన్నయ్యను ఇంటికి జీతంలోనే హాయిగా బ్రతికేదాన్ని. తప్పులోగా. నెలకు పదిపైచిలుకు నన్ను చెన్నపట్నం హైస్కూలు టీచరుగా మరిగి నిర్వహణ అయింది. పెద్దలు వాళ్ళిద్దరికీ పెళ్ళి చేసేయాలని నిశ్చయించుకున్నారు. కాని పెద్దలాన్ని నాను కాకుండా నా చెల్లెలికి చేయకూడదని కూడా అన్నారు. కాని. నల్లగావున్న నన్ను పెళ్ళి చేసుకోడానికి ఎవరూ సాహసించలేదు. ఎవరో ఒక రిద్దరు నచ్చినా ఏదోకమిదిలేదు అడిగారు. దానిలో, దేనివుదువో పెళ్ళి చేసుకోవాలనుకోడం లేదు. మరుసటి చెల్లెలికి చేసేయమనిచెప్పాను నిస్వార్థతతో. ఆ పెళ్ళి జరిగిపోయింది. తర్వాత, అన్నయ్య. ఓ అమ్మాయిని లాచేరేజ్‌చేసుకుని బైబాగ్‌లో ఉద్యోగం చేయడానికి వెళ్లిపోయాడు. ఇంటికి డబ్బు ఏమీ పంపలేని స్థితిలో వున్నాడని పెద్దల వ్రాయసాగాడు. తమ్ముళ్ళు ఇద్దరూ చదువుకుంటున్నారు. వాళ్ళ బట్టలూ కాలేజి ఫీజులు అన్నీ. నేనే చూసుకుంటున్నాను. నేనప్పుడుఇంటికి వచ్చినా, పొరుగింటివ్రజలు నా వివాహ ప్రస్తావన చెప్పేవారు కాదు! వాళ్ళకు తెలిసిన ఏవో సంబంధాలు రెండు మూడుచేశారో కుదిరిపోయేవి వాళ్ళ దృష్టిలో వున్న, నేను పెళ్ళి చేసుకుంటే పరాయి యింటిదాన్ని అయిపోతానన్న భయంలో బాధలో, మెదలక కనిపించక ఊరుకుండేవారు. నేనూ, నాకు పెళ్ళిచేసి నన్ను ఒకింటిదాన్ని చేసేయమని అడగడానికి సాహసించలేకపోయేదాన్ని. ఇలా కాలం కరిగిపోతోంది.

"నేను బి. ఎ. పైవేటుగా చదివాను. కొన్నాళ్ళకు మా బాస్ కన్ను నామీదపడ్డాయి. అతనికి ఇద్దరుపిలలు అందగాడు. నన్ను పుచ్చిక్ చేసుకోడానికి శతవా ప్రయత్నించాడు. తనతో తిరిగితే నాకు ప్రమోషన్ ఇప్పిస్తానన్నాడు. అతని ప్రమోషన్‌కు గురికాకమన్నాడు. పరిస్థితి విషమిస్తోందని తెలుసుకుని. ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి ఇంటికి వచ్చేశాను. అసలు విషయం ఎవరికీ తెలియగుడుక. అమ్మా-నాన్న ఇంటాబయటా అంతా పీ... అన్నారు. వున్న ఉద్యోగాన్ని, తనే అన్నాన్ని కాలదన్నుకున్నానని మాటలన్నారు. అవి భరించలేక, మళ్ళీ ఉద్యోగానికి ప్రయత్నించాను. విజయవాడలో ఒక చిన్న కంపెనీలో సేల్స్ గర్ల్-కంప్యూటిస్టుగా ఉద్యోగం దొరికింది. కాని. అక్కడ అడుగుకో రావణాసురుడు కనిపించసాగాడు. అతనికి నన్ను నా జీవితాన్ని రోజు కొకడికి పంపిన అమ్మేసే విషవలయంలో చిక్కుకున్నానని తెలుసుకుని అక్కడినుండి పారిపోయి ఇంటికి వచ్చేశాను. అతనువాత అనుకున్నాను మనిషి జీవించడంకోసం ఒంటరిగా ఎంతకాలమైనా బ్రతికవచ్చునని. కాని, బ్రతుకుకు పరొకరిని ఆధారం చేసుకోలేకపోతే ఎవరూ ఆదర్శంగాజీవించలేరని, పంటున్నావు కదూ సారథీ. నా నిస్వార్థం నన్ను నా జీవితాన్ని ఎలా పాడుజేసిందో!" అడిగి ఆగింది

గట్టిగా రమ్మ పీల్చుకు సాలోచనగా పార్థసారథి

"నేను స్వార్థంలో ఆనాడు భాస్కరావును సంధిలోనికి ఈడిస్తే నా జీవితా"నికి అధారం సవరంత వుంటే దేమో! నా చెల్లెలులా నేను స్వార్థంలో ఎవరికోసైనా తిరిగి చెడిపోతుంటే! అది చూడలేక నాకు పెళ్ళి చేసేవారేమో! నేను ఉద్యోగం చెయ్యకుండా ఇంతకాలం ఇంట్లోనుండటమైనాకూడా అది చూడలేక నా పీడ వదిలించుకునే వారేమో! ఇప్పటికి, ఇంత వయసు నాటికి- నా తల్లిదండ్రులు తమ స్వార్థం గురించి నా నిస్వార్థాన్ని ఎలా ఉపయోగించుకున్నారో తెలుసుకోగలిగాను.

చివరికి నేను సంపాదించిన డబ్బు కూడా నాదగ్గర లేనందుకు, నేను నా తల్లిదండ్రుల పెద్దకుటుంబభాగం పంచుకుంటున్నందుకు... విచారిస్తున్నాను. అబద్ధపు నా స్వార్థాన్ని నేను వెతుక్కోవలసిన పర్వ వచ్చింది. సూర్యకుమారి నయనాలు నయాగరాలయ్యాయి. ప్రక్కనేవున్న ఎలక్ట్రిక్ పోల్‌కు చేరగిలబడింది.

పార్థసారథి. చేతిలో నున్న సిగరట్ పీకను ప్రక్కను విసిరివారేస్తూ, అమె వైపుకు చూస్తూ, "మన జీవితాలు ఈ నాటికి స్వార్థానికి అర్థాన్ని పెందురుతున్నాయి. నీళ్ళ నాబుద విశ్వాసంపంచే నేనోహాట అంటాను." అన్నాడు.

ఆ మాటలలో అమెకు ఏవో జీవన భాండ బొరికినట్లైంది.

"ఇప్పుడు మనమిద్దరమూ ఒకే బాస్టులో దెబ్బతిన్నాం సారథీ. నువ్వు మగవాడివి. సాహసించి ఏ మాట అన్నదాన్ని నువ్వే కాదనలేను."

"నీవు నా స్వార్థాన్ని సమర్థిస్తానంటే...నువ్వు ఆశించే స్వార్థానికి పలితం దక్కుతుంది."

"సారథీ!"

"అవును కుమారీ!"

"....."

అమె హృదయంలోంచి ఇక మాటలు బయటకు రాలేక పోయాయి.

"మనిద్దరి జీవితాలూ మనవి... బాధకాదు సుమారీ.'

"అయితే!"

"దారాలను పరిచిపోవడం."

"అంటే!"

"మన జీవితాలను ప్రేమామృత మయం చేసుకుందాం"

"నిజంగానా సారథీ!"

"ఔ....."

"అయితే అమృతసోనలను కూడా నింపుకుందాం"

"రేపు రాత్రి, గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో కూచుని, హైదరాబాదులో నా అంతరి వేదాంతులమధ్య మనం గుర్తోక వివాహం చేసుకుందాం".

అమె హృదయం అవ్యక్తానందాను భూతితో అతనిని పెనవేసుకుపోయింది

* * *

అదే సంధులను పార్థసారథి జీవితంలో. తన ఇల్లు, కుటుంబంకంటె ముందు తన స్వార్థం గురించి ఆలోచించుకుని పెద్ద నిర్ణయాన్ని ఇచ్చింది. తన భవిష్యత్తును తాను నిర్మించుకోవాలని నూచించింది.

తను, జీవితంలో మరో నిస్వార్థ జీవియైన సూర్యకుమారి స్వార్థానికి స్వార్థకతను తెచ్చిపెట్టి, అమె జీవితానికి వెలుగును చేకూర్చారు. తమ వెలుగులోకొచ్చారు. ఇంటర్ కాస్ట్ మారేజ్ పేరుతో ప్రభుత్వం కొంత ధన సహాయం చేసింది. తను జీవితాలను బాగు చేయలేకపోయినా.తమ్ముచూసి వచ్చుదనే ప్రజలనుచూసి తను తాలి పడ్డాడు. తన చెల్లెలికి తన బావమరిదిని ఇచ్చి పెళ్ళి చేశారు. ఇంతలోనే సూర్యకుమారికి మళ్ళీ ఉద్యోగం వచ్చింది. ఇద్దరూ జీవితంలో చెల్లులు తిన్నవాళ్లరాబట్టి.తమకుపుట్టిన సంతానం సంపాదన మీద ఎప్పుడూ ఆశించి జీవించకూడదని నిశ్చయించుకున్నారు. ముందుజాగ్రత్తలో అదాయాన్ని ఖర్చు పెడుతున్నారు.

కాలంచాద్పులో మనిషినడిచి, అతి ప్రాయాలనుహద్దులోలేనివారిమనస్సు ముడుగుకాలువలాంటిది. అందుకే అది బురదలో నిండిపుంటుంది. అటువంటి వారి మనస్సులో నిర్వికారత, నిరాశ నిండి వుంటుండికూడాను. హాలాహల మయమైన జీవితాలను: గరళములా మిళింగిగావానే తమ సాదనలో అమృత సోనలుగా మార్చుకోవచ్చునని... సూర్యకుమారీ పార్థసారథుల జీవితాలు, మన సమాజానికి చాటి చెబుతున్నాయి.

—వాసుపుల్లి

ప్రకటన

క్రింది తెల్పిన షెడ్యూలులో పేర్కొన్నట్టి ఆస్తి సంబంధించి హైదరాబాద్, పనగల్‌నగర్‌లో రిజిష్టరు కార్యాలయమును కలిగివున్నట్టి లిబర్టీ కమిటీ ప్రకారం సెక్యూరిటీ బెక్‌లెట్ హోలాం ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ పేరిట హైదరాబాదు. ట్రావెలఆర్ నివాసి సయ్యద్ అజుల్ అలి కుమారుడు సయ్యద్ యూసఫుద్దీన్ కి 16-3-1975 తేదీన అమ్మకపు ఒప్పందం అమలు పర్చబడినదని గమనించవలెను. పై అగ్రిమెంటు ప్రకారం పై ఆస్తిని కొనుటకు సొసైటీచే అడ్వాన్సు కూడా చెల్లింపబడినది. సదరు ఆస్తికొనుగోలుకు సంబంధించి ఏ వ్యక్తికైనా లేక వ్యక్తులకైనా ఏ విధమైన ఆసక్తి, క్లయిములు, హక్కులు దస్తావేజులు లేక ఇతరత్రా ఆక్షేపణలున్నచో వారు ఆట్టి వానిని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 7 రోజులలోగా దిగువ సంతకం చేసిన వారికి తెలియచేయాలి. లేనిచో ఎట్టి వివరము లేకుండగనే అమ్మకపు లావాదేవీలు పూర్తి చేయబడును.

షెడ్యూలు

హైదరాబాదు (యూసఫ్‌గూడా) షేక్ పేటగ్రామంలోనున్నట్టిసర్వేనెం.121/ఎలో గల పుహూరు 10 ఎకరాల విస్తీర్ణం గల భూమి సదరు దూమికి దిగువ తెల్పినవి సరిహద్దులుగా నున్నవి.

ఉత్తరమున:- పోలీస్ క్వార్టర్లు
దక్షిణమున:- జుబ్లీహిల్ కాలనీకి చెందిన భూమి
తూర్పున:- జుబ్లీహిల్ కాలనీకి చెందిన భూమి
పడమట:- సర్వేనెం.129/92/3(403) లో శ్రీమతి నసీంఖానుమీకు చెందిన భూమి

బి. కె. రేషు
అడ్వొకేట్
కృష్ణకళపన్. మారేడ్‌పల్లి,
సికింద్రాబాదు-26

నోటీసు

ఇందు మూలముగా యావన్మందికి తెలియు జేయునది ఏమనగా,

నాక్లయింటు గరికపాటి సత్యనారాయణ గారి భార్య గరికపాటి లక్ష్మి, గాంధీనగర్, హైదరాబాదు నివాసస్థులు లోగడ శ్రీ అమరేంద్ర సాంబశివరావు కుమారుడైన సదాశివరావు, శ్రీ అమరేంద్ర రామచంద్రరావు కుమారుడైన మల్లికార్జునరావు. ఈ పేర General Power of Attorney వారి కృష్ణాజిల్లా నందు రిజిష్టారు వారి ఆఫీసులో రిజిష్టరు చేసినది ఇప్పుడు వారిద్దరి గరికపాటి లక్ష్మి గారి General Power of Attorney యా దోడీను మూలముగా రద్దు చేయడమైనది. ఈ రోజుదాటి వారిద్దరూచేసిన పనులకు నాక్లయింటు బాధ్యులుకారు.

మరియు అమె అదే నందు రిజిష్ట్రారు ఆఫీసులో రిజిష్టరు చేసిన వీలునామా కూడా రద్దుపరిచి. మరొక మరణశాసనము వ్రాసి హైదరాబాదు రిజిష్ట్రారు ఆఫీసులో రిజిష్టరు చేసినది. అది పదిరుపై సదు హరించిన ఆస్తియలను యిందు మూలకముగా తెలియజేయడమైనది.

నెమలికంటి రామచంద్రరావు
న్యాయవాది

1-8 513/10
చిక్కడపల్లి
హైదరాబాదు
ఫోను: నెంబరు 62110

DR. RAI
SEX SPECIALIST

గుప్త రోగములవలన మనుషికంగా బాధపడు వారికి ఇదివారు: భారత ప్రభుత్వ గుప్తరోగముల నివారణ వైద్య నిపుణులు డా॥ రాయ్ (Govt. Regd.) నరముల బలహీనత, జ్ఞాపకశక్తి, అలికి స్తంభన మరియు దురభ్యాసాలవలన కలుగు బలహీనతను మరియు (V.D.) సుఖ వ్యాధులకు గ్యారంటీగా చికిత్స చేయబడును పెండ్లికుమారు పెండ్లి తర్వాత సంప్రదించండి! దాంపత్య జీవిత సంతోషం అనుభవించండి; నరముల బలహీనతకు మందుల ద్వారా మరియు మెషీన్‌ద్వారా చికిత్సచేయబడును. బలహీనత ఉన్నవారేగాక మంచి ఆరోగ్యముగలిగి ఎతివాడు మా మందులను వాడవచ్చును.

సంప్రదించు వేళలు: ఉ॥ 8 నుండి 1 గం॥ వరకు సా॥ 4 గం॥ నుండి రాత్రి 7.30 వరకు. ఆదివారమునూడా తెరచిఉండును.

రాయ్ మెడికల్ హాల్
నెయిల్ మేరీరోడ్, మోహన్‌హాలీను ప్రక్కన.
సికింద్రాబాదు. ఫోన్: 72184



గ్లైకోడిన్ వలె దగ్గులను కొట్టివేయగల గృహవైద్యం మరొకటి లేదు. దగ్గులను 4 స్థాలాలలో — అనగా మెదడు, గొంతు, రొమ్ము, ఊపిరితిత్తులలో—ఎదుర్కొని సంపూర్ణ ఉపశమనాన్ని యిస్తుంది. • ఇది త్వరగా పని చేస్తుంది • రుచికి మధురం • మరియు పొదుపు.

గ్లైకోడిన్—లక్షలాది ప్రజలు 10 ఏళ్లుగా నమ్ముకొన్నది

everest/617a/ACW tl

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా లేనిచో డాక్టర్ మల్లిక్, సెక్సాలజిస్టును సంప్రదించండి.

బలహీనతకు, నరాల బలహీనతకు చిక్కచిత్తు చికిత్సచేయబడును. మీరు సంప్రదించి మీ జీవితమును, క్రొత్త బలాన్ని పొంది దాంపత్య జీవితాన్ని సుఖమయంచేసుకోండి: మందులు. యంత్రాలు వాడకుండా చేయబడును.

మోడరన్ డిస్పెన్సరీ
వెంకటేశ్వరా కాలనీ పబ్లిక్, వన్‌స్టోర్ బాలాయణగూడ, చార్మినార్ హైదరాబాద్
ఫోను: 61401

అమ్మకం ! అమ్మకం ! అమ్మకం !

ప్రప్రథమంగా హైదరాబాదులో

సన్ దత్తా

జెడ్ షీట్లు చీరెలు పోలువ్వాళ్ళు
ఇతర రకాలు

తయారు చేయువారు:-

ది మోడరన్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

అద్భుత మైనరంగులు, మీ కంటికింపైన ప్రింట్లు, రకరకాల పూలు మరియు అసాధారణ డిజైనులలో

మీరు ఇంతకు మునుపెన్నడు కనీవినీ ఎరుగని ధరలో !

- మృదువైన, మన్నికైన జెడ్ షిట్లు తెల్లవి రు 15/- రంగులలో రు 17/- ప్రింటెడ్ రు 18/-
- మీరు ఎన్నుకొనే ప్రతి షీటుకు మాచ్ అయ్యే దిండుగలీజులు రు 5-50 ఒక్కొక్కటి.
- రెయిడ్ 2×2 రూబియా వాయిల్ చీరెలు—వాష్—ఎన్‌పేరీ రు 62/- ఒక్కొక్కటి.
- హెట్టిస్ట్ ప్రింటెడ్ వాయిల్ చీరెలు—పలురకాల డిజైనులో రు 35/.
- పురుషులకు నాణ్యమైన క్వాలిటీ సూపర్‌ఫైన్ ధోతీలు, ఒక్కొక్కటి రు 30/-లు
- ఆరు ప్యాకెట్లలో మీ దేవీకి కావలసిన మృదువైన పీల్చుటకు కింగు దేవీతువ్వాళ్ళు తెలుపు రు 17/- రంగులు రు 19/- ప్రింటెడ్ రు 21/-

లభించు ప్రదేశము

లేడీ హైదరీతబ్

(బషీర్‌బాగ్)

జనవరి 9, 10, 111, 2, తేదీలలో మాత్రమే ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు.

ఈ అవకాశాన్ని జారవిడువకండి !

స్టాకు ముగియక మునుపే త్వరపడండి !

7-విటమిన్ల ఫార్ములా
ఆరోగ్యం మరియు పెరుగుదల కోసం
అమూల్ మిల్క్ ఫుడ్ పాపల కొరకు

ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్, క్రొవ్వు పదార్థం, అవసరమైన విటమిన్లు మరియు ఖనిజ పదార్థములు కలిగియున్నది. పసిపాపలకు మొట్టమొదటి వారం నుంచే కావలసిన సరైన ప్రమాణాలలో. విటమిన్ ఎ కళ్ళ కాంతి కొరకు, విటమిన్ బి, బలమైన నరములను సమరూపరుస్తుంది. విటమిన్ బి6 ఆరోగ్యకరమైన నోరు, నియాసినమైడ్ ఆరోగ్యకరమైన చర్మము కొరకు. మరియు అరుగుదల శక్తిని చేయుటకు శక్తి కొరకు. విటమిన్ బి12 కండరాలకు విశ్రాంతి నిస్తుంది. విటమిన్ సి అంటువ్యాధులు రాకుండా నిరోధిస్తుంది. విటమిన్ డి ఎము